సాక్షి
అనకాపల్లి
ఆదివారం । 31 । మార్చి । 2024




# విశాఖలో ఉర్రూతలే!

- వైఎస్సార్ స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌కు ఏర్పాట్లు
- నేడు డీసీ, సీఎస్‌కే మధ్య మ్యాచ్
- నెట్స్‌లో చెమటోడ్చిన ఇరుజట్లు

విశాఖ స్పోర్ట్స్: క్రికెట్ అభిమానులను అలరించేందుకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) విశాఖ నగరానికి మళ్లీ వచ్చేసింది. వైఎస్సార్ స్టేడియంలో ఆదివారం రాత్రి 7.30 గంటలకు ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్‌కింగ్స్ జట్లు తలపడనున్నాయి. విజయపరంపరను కొనసాగించేందుకు సీఎస్‌కే పట్టుదలగా ఉండగా హోమ్‌గ్రౌండ్‌లో విజయంతో శుభారంభం చేయడానికి డీసీ జట్టు ప్రణాళిక రచించింది. 2019 ఐపీఎల్ సీజన్ నాకవుట్‌లో క్వాలిఫైయిర్ మ్యాచ్ విశాఖ వేదికగా జరగ్గా ముఖాముఖీ పోరులో డీసీపై సీఎస్‌కే జట్టు విజయం సాధించిన విషయం విదితమే. మళ్లీ ఇప్పుడు మ్యాచ్ జరగనుండడంతో మైదానంలో ప్రత్యక్షంగా మ్యాచ్ చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో ఆసక్తి చూపిస్తున్నారు. శనివారం ఇరు జట్ల ప్లేయర్లు గ్రౌండ్‌లో సుదీర్ఘ సమయం సాధన చేశాయి. ఇక అభిమానులు అసలు పోరును ఆస్వాదించడమే తరువాయి. గంటలోనే మ్యాచ్ టికెట్లు అమ్ముడుపోగా శనివారం సైతం ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన టికెట్లను ఫిజికల్ టికెట్లగా స్టేడియంలో ఏర్పాటు చేసిన కౌంటర్ల ద్వారా అభిమానులు రిడీమ్ చేసుకున్నారు.


చెన్నై జట్టు ఫ్రాంచైజీ అధినేతతో ముచ్చటిస్తున్న మ్యాచ్ నిర్వాహక బృందం

**స్టేడియంలో భద్రతా ఏర్పాట్ల పర్యవేక్షణ**

ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా సీఎస్‌కే జట్టు ఫ్రాంచైజీ అధినేతతో ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ కార్యదర్శి ఎస్ఆర్ గోపినాథ్‌రెడ్డి, నగర సీపీ రవిశంకర్ కాసేపు ముచ్చటించారు. మ్యాచ్ ఏర్పాట్లు, భద్రత చర్యల గురించి చర్చించారు.

**నేడు ట్రాఫిక్ మళ్లింపు**

విశాఖ సిటీ: ఐపీఎల్ మ్యాచ్‌కు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం జరగనున్న మ్యాచ్‌కు 28 వేల మంది వీక్షకులు స్టేడియానికి వచ్చే అవకాశాలు ఉండడంతో అందుకు తగ్గట్టుగా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఒకవైపు భద్రతా చర్యలతో పాటు మరోవైపు ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై దృష్టి పెట్టారు. ఇందులో భాగంగా వైఎస్సార్ ఏసీఏ-వీడీసీఏ స్టేడియం వైపు ట్రాఫిక్ మళ్లింపు చేపడుతున్నారు. మ్యాచ్‌తో సంబంధం లేని వాహనదారులు మధురవాడ క్రికెట్ స్టేడియం వైపు ప్రయాణించకుండా వేరే మార్గాలలో ప్రయాణించాలని సూచించారు.


సాధన చేస్తున్న ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు


సీఎస్‌కే జట్టు సభ్యుల సాధన


సీఎస్‌కే కెప్టెన్ రుతురాజ్ సమాలోచనలు

## న్యూస్‌రీల్

### వైఎస్సార్‌సీపీ అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకురాలిగా ఎంపీ సత్యవతి



సాక్షి, అనకాపల్లి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకురాలిగా ఎంపీ డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతిని నియమించారు. ఈమేరకు శనివారం వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేశారు.

### పాలిసెట్‌కు ఉచిత శిక్షణ


తుమ్మపాల: పాలిసెట్‌కు హాజరయ్యే విద్యార్థులకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల (రేబాక)లో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ ఐ.వి.ఎస్.ఎస్.శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి కళాశాలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తరగతులు జరుగుతాయని, ఉచితంగా స్టడీమెటీరియల్ అందజేస్తామన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో తరగతులు, నమూనా పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పాలిసెట్-2024కు ఏప్రిల్ 5వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 27న పరీక్ష జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం polycetap.nic.in వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

### నేడు కూడా విద్యుత్ బిల్లుల చెల్లింపునకు అవకాశం

అచ్యుతాపురం: ఈ నెల 31న సెలవు దినం అయినప్పటికీ మార్చి నెల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ ఛార్జీలు వసూలు కేంద్రాలు యథావిధిగా పనిచేస్తాయని ఏపీఈపీడీసీఎల్ అనకాపల్లి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ తెలిపారు. ఆర్థిక సంవత్సర చివరి రోజు అయినందున విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

### స్టీల్‌ప్లాంట్‌పై సి.ఎం.రమేష్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

తుమ్మపాల: విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ కానివ్వమని, పరిశ్రమకు అవసరమైన సొంత గనులు, నిధులు రప్పించి ఆధునికీకరించి, ఉపాధి కల్పిస్తామని, మూసివేసిన సుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని, ప్రతి నియోజకవర్గంలో పరిశ్రమలు నిర్మిస్తామని బీజేపీ ఎంపీ అభ్యర్థి సి.ఎం.రమేష్ ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని సీపీఎం జిల్లా కమిటీ నాయకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరిస్తామని కేంద్ర ప్రభుత్వం చెబుతుంటే దానిని ఆపడంలో మీ పాత్ర ఏమిటని, గడిచిన పదేళ్లలో మీరు అధికారంలో ఉండి ప్లాంట్ పరిరక్షణకు, సొంత గనులు కేటాయించడానికి, వర్కింగ్ క్యాపిటల్‌ను ఇప్పించడంలో ఎందుకు కృషి చేయలేదని వారు ప్రశ్నించారు. ఎన్నికలు వచ్చేసరికి స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపేస్తామని మాట్లాడడం ప్రజలను మోసం చేయడమేనని పేర్కొన్నారు. అనకాపల్లి ప్రాంతంలో లక్షల కోట్లు విలువ చేసే భూములు, సహజ వనరులను కొల్లగొట్టడానికే రమేష్ వచ్చారు తప్ప ఈ ప్రాంత అభివృద్ధి కోసం కాదన్నారు.



**రంజాన్ వేళలు**

| అనకాపల్లి | ఇఫ్తార్ (ఆది) | సహర్ (సోమ) |
|---|---|---|
| అనకాపల్లి | 6.13 | 4.39 |
| నర్సీపట్నం | 6.17 | 4.36 |

# ఐవీఆర్ఎస్ ఆంతర్యమేమి?




- మొన్న యలమంచిలి, నిన్న పెందుర్తి..
- ఈ అభ్యర్థులపై మరోసారి జనసేన సర్వే
- వారిపట్ల ప్రజల్లో ఉన్న అభిప్రాయంపై ఆరా
- మళ్లీ మార్పులు చేయడానికేనని శ్రేణుల అనుమానం
- జనసేనలో కొనసాగుతున్న గందరగోళం

సాక్షి, విశాఖపట్నం : జనసేనలో రోజుకో గందరగోళానికి తెర లేస్తోంది. సీట్ల ప్రకటన నుంచి ఆరంభమైన ఈ అయోమయం అభ్యర్థులను ఖరారు చేసిన తర్వాత కూడా కొనసాగుతూనే ఉంది. కూటమి పొత్తులో భాగంగా జనసేనకు ఉమ్మడి విశాఖ జిల్లాలో నాలుగు స్థానాలు కేటాయించారు. వీటిలో పెందుర్తి, విశాఖ దక్షిణ, అనకాపల్లి, యలమంచిలి అసెంబ్లీ స్థానాలున్నాయి. వీటిలో విశాఖ దక్షిణ మినహా మిగిలిన మూడు సీట్లను అధికారికంగా ప్రకటించారు. దక్షిణ సీటును తనకే ఖాయం చేశారంటూ వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రచారం మొదలెట్టారు కూడా. దీనిపై జనసేన అధికారిక ప్రకటన వెలువరించకపోవడంతో ఆయన ప్రత్యర్థి వర్గం ఆసరాగా తీసుకుని హడావుడి చేస్తోంది. రెండు రోజుల క్రితం జనసేన అధిష్టానం ఐవీఆర్ఎస్ (ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం) ద్వారా యలమంచిలి అభ్యర్థి సుందరపు విజయకుమార్‌పై అభిప్రాయ సేకరణ చేపట్టింది. ఆయన అభ్యర్థిత్వంపై మీ అభిప్రాయం చెప్పండంటూ ఆ నియోజకవర్గంలో కొంత మంది ఫోన్లకు ఐవీఆర్ఎస్ వస్తోంది. ఇప్పటికే టికెట్ ప్రకటించిన అభ్యర్థిపై మళ్లీ ఐవీఆర్ఎస్ ఏమిటంటూ విజయకుమార్‌తో పాటు జనసేన శ్రేణుల్లోనూ అలజడి రేగింది.

**పంచకర్ల వర్గీయుల ఉలికిపాటు**

ఈ గందరగోళం సద్దుమణగక ముందే తాజాగా పెందుర్తి అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబుపై కూడా జనసేన అధిష్టానం ఐవీఆర్ఎస్ సర్వే చేయిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇది పంచకర్ల వర్గీయులను ఉలిక్కిపడేలా చేస్తోంది. ఇప్పటికే పెందుర్తి స్థానం పంచకర్లకు ఖరారైందని తెలిసినా.. ఆ సీటు కోసం మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. రోజూ తన అనుచరులతో ఆందోళనలు, నిరసనలు చేయిస్తూ అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఐవీఆర్ఎస్ సర్వేపై జనసేన నాయకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**మార్పు కోసమేనా?**

ఈ సర్వేలో యలమంచిలి అభ్యర్థి విజయకుమార్‌కు ప్రతికూలత ఉన్నట్టు తేల్చి ఆ సీటును పంచకర్లకు మార్పు చేస్తారన్న ప్రచారం బాగా జరుగుతోంది. దీంతో పెందుర్తి సీటును బండారుకు కేటాయించే వ్యూహంలో భాగంగా ఈ ఐవీఆర్ఎస్ ఎత్తుగడ అని జనసేన శ్రేణులు శంకిస్తున్నారు. అయితే సుందరపు విజయకుమార్ మాత్రం ఐవీఆర్ఎస్ సర్వేను తామే తరచూ చేయించుకుంటున్నామని సరికొత్త భాష్యం చెబుతున్నారు. అందువల్ల తన సీటు మార్పు జరగదని ధీమాతో ఉన్నారు. అనకాపల్లితో పాటు జనసేన అభ్యర్థులు బరిలో ఉన్న రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాల్లో ఇలా నాలుగు రోజులు, వారానికి ఐవీఆర్ఎస్ సర్వే ఎందుకు జరగడం లేదంటూ ఆ పార్టీ శ్రేణులే విస్తుపోతున్నారు. త్యాగరాజుగా పేరు గడించిన తమ అధ్యక్షుడు పవన్ కల్యాణ్.. పెందుర్తి సీటును టీడీపీకి కేటాయించరన్న గ్యారంటీ ఏమిటని వీరు ప్రశ్నిస్తున్నారు. మొత్తమ్మీద రెండు మూడు రోజులుగా జనసేన నిర్వహిస్తున్న ఐవీఆర్ఎస్ సర్వే ఆంతర్యమేమిటన్నది ఆ పార్టీ వర్గాలకు అస్సలు అంతుచిక్కడం లేదు.

# పచ్చ నేతలకు కోడ్ వర్తించదా?

- ఎన్నికల కోడ్ అమల్లో అధికారుల వివక్ష
- వైఎస్సార్‌సీపీ శిలాఫలకాలపై ముసుగు
- అయ్యన్న పేరు ఉన్న శిలాఫలకాలను మూసేయని అధికారులు



పోలీసుస్టేషన్‌లో శిలాఫలకంపై దర్శనమిస్తున్న అయ్యన్నపేరు


విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద అయ్యన్న,గంటా పేర్లు


క్రిష్ లేఅవుట్‌లో రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన అనిత ఫ్లెక్సీలు


తహసీల్దార్ కార్యాలయంలో మూసివేయని శిలాఫలకం

నాతవరం: ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా గ్రామాల్లో ఎక్కడా రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు , గోడలపై పేర్లు లేకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఈ మేరకు అధికారులు దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలు కన్పించకుండా ముసుగులు వేసేస్తున్నారు. నాతవరంలో ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ చేసిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు సంబంధించిన శిలాఫలకాలపై ఉన్న పేర్లు పూర్తిగా కన్పించకుండా అధికారులు ముసేశారు. కానీ నాతవరం పోలీసుస్టేషన్‌లో అయ్యన్నపాత్రుడు, మాజీ ఎంపీ గంటా శ్రీనివాసరావు పేర్లతో ఉన్న శిలాఫలకంపై పేర్లు అలాగే దర్శనమిస్తున్నాయి. తహసీల్దార్ కార్యాలయం, విద్యాశాఖ కార్యాలయం, విద్యుత్ సబ్ స్టేషన్ గ్రంథాలయంలో అయ్యన్నపాత్రుడు పేర్లతో కూడిన శిలఫలకాలను కూడా అధికారులు వదిలేశారు. మండల పరిషత్ కార్యాలయంలో మాత్రమే శిలాఫలకం బోర్డుపై వైట్ పెయింటింగ్ వేశారు. స్థానిక వైఎస్సార్‌సీపీ దివంగత నేత అంకంరెడ్డి జమీలు విగ్రహానికి పూర్తిగా ముసుగు వేసే వరకు అధికారులను టీడీపీ నేతలు ఇబ్బంది పెట్టారని, ఇప్పుడు మండల కార్యాలయాల్లోనే మాజీ మంత్రి పేరు మూసేయకుండా ఉండడంపై వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు, నాతవరం ఉప సర్పంచ్ కరక అప్పలరాజు అధికారుల తీరును తప్పు పడుతున్నారు.

**అనిత ఫ్లెక్సీల జోలికెళ్లని అధికారులు**

నక్కపల్లి: ఎన్నికల షెడ్యూలు విడుదలైన వెంటనే ఆగమేఘాల మీద వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లు తొలగించిన ఎన్నికల అధికారులు టీడీపీ అభ్యర్థి వంగల పూడి అనిత ఫ్లెక్సీలు తొలగించడానికి మీనమేషాలు లెక్కిస్తున్నారు. అడ్డురోడ్డులో వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త కంబాల జోగులు ఇంటికి వెళ్లే రోడ్డులోనూ, ఆయన ఇంటికి సమీపంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఉన్న ఫళంగా తొలగించారు. టీడీపీ అభ్యర్థి అనిత నివాసం ఉండే సారిపల్లిపాలెం క్రిస్ లేఅవుట్‌లో ఆమె ఇంటి ఎదురుగా బ్యానర్లు, ఫ్లెక్సీలను మాత్రం అధికారులు తొలగించకుండా వదిలేశారు. బహిరంగ ప్రదేశంలో వుడా అప్రూవల్ పొందిన ఓపెన్ లేఅవుట్‌లో అనిత ఫొటోలతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించకపోవడాన్ని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల అధికారుల పక్షపాత వైఖరిని తప్పుపడుతున్నారు. దీనిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్టు వైఎస్సార్‌సీపీ నేతలు తెలిపారు. ఈ విషయమై ఫ్లెక్సీలు తొలగించేందుకు వెళ్లిన కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ గతంలో టీడీపీ అభ్యర్థి అనిత ఇంటికి వెళ్లే దారి ప్రారంభంలో ఉన్న ఫ్లెక్సీలు తొలగించామని, ఇంటికి సమీపంలో ఉన్న వాటిని తొలగించే ప్రయత్నం చేస్తే ఆమె అనుచరులు తమతో ఘర్షణకు దిగారన్నారు. ఈ లేఅవుట్‌లో సుమారు 50కి పైనే ప్లాట్లు ఉన్నాయని, ఇది బహిరంగ ప్రదేశం కిందికే వస్తుందన్నారు.

## ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుపై వడ్డీ మాఫీకి నేడే ఆఖరు

డాబాగార్డెన్స్ (విశాఖ): జీవీఎంసీ పరిధిలో ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుపై వడ్డీ మాఫీ ఆదివారంతో ముగియనుందని కమిషనర్ సాయికాంత్ వర్మ తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి, ఖాళీ స్థలాలపై మొత్తం పన్ను బకాయిలతో మార్చి 31లోగా ఒకే సారి చెల్లిస్తే.. వాటిపై విధించిన వడ్డీ మాఫీ పొందవచ్చన్నారు. ఆస్తిపన్ను చెల్లింపుదారుల సౌకర్యార్థం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం, జోనల్ కార్యాలయాల్లోని సౌకర్యం కేంద్రాలు ఆదివారం ఉదయం 7 నుంచి రాత్రి 11 గంటల వరకు పనిచేస్తాయన్నారు. ఈ అవకాశాన్ని ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను చెల్లింపుదారులు వినియోగించుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

- https://www.gvmc.gov.in/లో ఈ పేమెంట్ విభాగంపై క్లిక్ చేయడం ద్వారా..
- ఐడీబీఐ బ్యాంకు సిరిపురం బ్రాంచ్, ఐసీఐసీఐ ద్వారకానగర్ బ్రాంచ్, పంజాబ్ నేషనల్ బ్యాంకు మధురవాడ బ్రాంచ్, యాక్సిస్ బ్యాంకు రాంనగర్ బ్రాంచ్‌ల్లో నగదు/డీడీ, డెబిట్/క్రెడిట్ కార్డుల ద్వారా.
- వార్డు సచివాలయాల్లో నగదు/డీడీ, డెబిట్/క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లించవచ్చు.

## దివ్యాంగులు, వృద్ధులకు ఇంటి వద్దే ఓటింగ్ సౌలభ్యం

అంధులకు బ్రెయిలీ లిపిలో మోడల్, ఒరిజినల్ బ్యాలెట్ సౌకర్యం


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

తుమ్మపాల: సార్వత్రిక ఎన్నికలలో అందరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన సౌకర్యాలు, సౌలభ్యం కల్పించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వృద్ధులు, దివ్యాంగులకు కల్పించిన సౌకర్యాలపై క్షుణ్ణమైన అవగాహన కల్పిస్తామన్నారు. ఆయా వర్గాలకు చెందిన అధికారులు, సంస్థల ప్రతినిధులు ఎన్నికల యంత్రాంగానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. 85 సంవత్సరాలు నిండిన వృద్ధులు, పోలింగ్ బూత్‌నకు వచ్చేందుకు వీలుకాని దివ్యాంగులు వారి ఇంటివద్దే ఓటుహక్కు వినియోగించుకునే సౌకర్యాన్ని వినియోగించుకునేలా చూడాలన్నారు. ఈ ప్రక్రియకు ముందుగా ఫారం-12డీ లో బీఎల్వో ద్వారా దరఖాస్తు చేసి అనుమతి తీసుకోవాలన్నారు. మొబైల్ యాప్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అయితే ఒకసారి అనుమతి పొందినట్టయితే ఇంటి వద్దే ఓటు వేయవలసి ఉంటుందన్నారు. దివ్యాంగులకు సహాయకుల విషయంలో కుడా ఇవే షరతులు వర్తిస్తాయన్నారు. అయితే ఈ ఓటింగ్ ప్రక్రియ వల్ల రహస్య ఓటింగ్‌కు భంగం కలగదని వివరించారు. అంధుల సౌకర్యం కోసం బ్రెయిలీ లిపిలో ఉండే మోడల్ బ్యాలెట్ పేపరు, ఒరిజనల్ బ్యాలెట్ పేపరు సరఫరా చేస్తున్నట్టు చెప్పారు. సహాయకుల విషయంలో రాజకీయ పార్టీల ప్రమేయం ఏమాత్రం ఉండదన్నారు. ఈ విషయమై పీవోలకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ ఎ.హేమంత్, డిఈవో. ఎం.వెంకట లక్ష్మమ్మ , సాంఘిక సంక్షేమ శా ఖ డీడీ అజయ్ బాబు, దివ్యాంగ శాఖ ఏడీ జగదీష్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, బీసీటీ కార్యదర్శి బి.శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

## రేపటి నుంచి టెన్త్ మూల్యాంకనం

అనకాపల్లి: జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటలక్ష్మమ్మ ఓ ప్రకటనలో తెలిపారు. పరీక్షల మూల్యాంకన ప్రక్రియను ఏప్రిల్ 1 నుంచి 8 వరకూ జరపనున్నట్లు పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని వేల్పుల వీధి బాలికోన్నత పాఠశాల, గవరపాలెం చిన్నహైస్కూల్, మండలంలోని ఏఎంఏఎల్ హైస్కూళ్లలో మూల్యాంకనం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వివిధ సబ్జెక్టులకు సంబంధించి జిల్లాకు చేరిన లక్షా 49 వేల 23 సమాధాన పత్రాల మూల్యాంకనానికి మూడు కేంద్రాల్లో 800 మంది ఉపాధ్యాయులను నియమించినట్లు పేర్కొన్నారు. మూల్యాంకనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

# సామాన్యులకు అందలం

- అదే సీఎం వైఎస్ జగన్ గొప్పదనం
- జిల్లా ప్రజలు డబ్బుకు అమ్ముడుపోరు
- సి.ఎం.రమేష్‌కు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు
- అనకాపల్లి ప్రచారంలో ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు

అనకాపల్లి: తాను తారువ అనే చిన్న గ్రామంలో ఓ రైతు కుటుంబం నుంచి వచ్చానని, వెనుకబడిన సామాజిక వర్గానికి చెందిన తనను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందలం ఎక్కించారని ఉప ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు అన్నారు. గవరపాలెంలో సత్తెమ్మతల్లిని దర్శించుకొని 81వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీసౌజన్య ఆధ్వర్యంలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి సామాన్యులకు సమున్నత స్థానం కల్పిస్తారని.. అందుకు తానే ఉదాహరణ అన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో అత్యధికంగా కొప్పుల వెలమ కులస్తులు ఉన్నారని, వారు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న వెనుకబడిన సామాజిక వర్గానికి చెందినవారన్నారు. సి.ఎం.రమేష్ రాయలసీమలో ధనికవర్గానికి చెందిన ఓసీ వెలమ సామాజిక వర్గం వారని, తన డబ్బుతో బలహీన వర్గాల ఓటర్లను కొనేందుకు ఇక్కడకు వచ్చారని, ఆయనకు బుద్ధి చెప్పేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారని ముత్యాలనాయుడు అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ విషయంలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏడాదిన్నరపాటు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం, ప్లాంట్ ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు నిరసనలు, దీక్షలు, ర్యాలీలు చేస్తుంటే పట్టించుకోని రమేష్‌కు ఇప్పుడు ఆ సమస్యపై మాట్లాడే అర్హత లేదన్నారు.

**మళ్లీ సీఎంగా జగన్‌కే పట్టం కట్టాలి**

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందుకోవాలని ముత్యాలనాయుడు అన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటు వేయమని దేశ చరిత్రలో ఓటు అడిగిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హతే కొలమానంగా అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించారన్నారు. నిరుపేదల సొంతింటి కల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నెరవేరిందన్నారు. ఎంపీ, అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకురాలు డాక్టర్ బి.వి.సత్యవతి మాట్లాడుతూ కరోనా వంటి విపత్తుల్లో రాష్ట్రానికి ఆదాయం లేకపోయినప్పటికీ బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందించిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కోలేక టీడీపీ, బీజేపీ, జనసేనలు పొత్తు పెట్టుకున్నారన్నాయని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ మాట్లాడుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గడప గడపకు ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. వార్డులో దాసరిగెడ్డ రోడ్డు, పార్కుసెంటర్, తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. అనంతరం ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబిక అమ్మవారిని బూడి ముత్యాలనాయుడు, ఎంపీ సత్యవతి, మలసాల భరత్‌కుమార్ దర్శించుకున్నారు. మెట్టపాలెం, జగన్నాథపురం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 80వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ, 81వ వార్డు ఇన్‌ఛార్జి పీలా రాంబాబు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి, దేవాలయాల చైర్మన్లు ఆళ్ల నాగేశ్వరరావు, కె.ఎం.నాయుడు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి భీశెట్టి జగన్, మండల పార్టీ అధ్యక్షుడు పెదిశెటి గోవింద్, ఏపీ ఐడబ్ల్యూఏ చైర్మన్ దంతులూరి దిలీప్‌కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ముత్యాలనాయుడు, మలసాల భరత్‌కుమార్

# బలహీన వర్గాలంటే ఎందుకంత చిన్నచూపు

## చంద్రబాబు విమర్శలపై సర్వత్రా నిరసన

**రంపచోడవరం/అనంతగిరి/బుచ్చెయ్యపేట:** వైఎస్సార్‌సీపీ శింగనమల అసెంబ్లీ టికెట్ టిప్పర్ డ్రైవర్ వీరాంజనేయులుకు ఇవ్వడంపై చంద్రబాబు చేసిన విమర్శల పట్ల సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. ఉన్నత విద్య అభ్యసించిన వీరాంజనేయులు చంద్రబాబు హయాంలో ఉద్యోగం రాకపోవడంతోనే టిప్పర్ డ్రైవర్‌గా మారాడని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### చులకన భావం తగదు



చంద్రబాబుకు బలహీన వర్గాల ప్రజలంటే చులకన. వారు ఎప్పుడు రాజకీయంగా ఎదగకూడదనే ధోరణితో ఉంటారు. జగనన్న టిప్పర్ డ్రైవర్‌కు అసెంబ్లీ సీటు ఇవ్వడాన్ని ఆయన ఓర్వలేక విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఆయన దిగజారుడు రాజకీయాలకు స్వస్తి పలకాలి.

– ఎం నాగేశ్వరరావు, ఆటో డ్రైవర్, రంపచోడవరం

### మా సత్తా ఏంటో చూపిస్తాం



లారీ డ్రైవర్లు అసెంబ్లీ వెళ్లకూడదా.. చంద్రబాబు వ్యాఖ్యలు డ్రైవర్లలంతా తీవ్రంగా ఖండిస్తున్నాం. మమ్మల్ని ఆయన ఎందుకంత చులకనగా చూస్తున్నారు. మాకు ఆత్మాభిమానం ఉంది. కష్టపడి బతుకుతున్నాం. ఈ ఎన్నికల్లో చంద్రబాబుకు మా సత్తా ఏంటో చూపిస్తాం.

– ముక్కి సొంబు, మోటార్ యూనియన్ మాజీ అధ్యక్షుడు, అరకువేలి

### చంద్రబాబు పుట్టుకతోనే రాజకీయ నాయకుడా?



పుట్టికతోనే చంద్రబాబు రాజకీయ నాయకుడిలా మాట్లాడటం సిగ్గు చేటు. రెండెకరాలు సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన బాబు ముఖ్యమంత్రి అవ్వలేదా? శింగనమల అసెంబ్లీకి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టిప్పర్ డ్రైవర్‌కు సీఎం జగన్ సీటు ఇవ్వడంపై చంద్రబాబు హేళనగా మాట్లాడటం సిగ్గు చేటు. రెండోసారి రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వస్తోందని తెలుసుకుని ఇలా చవుకుబారులు వ్యాఖ్యలు చేస్తున్నారు. జగన్‌మోహన్‌రెడ్డి చంద్రబాబులా మావకు వెన్నుపోటు పొడిచి దొడ్డి దారిలో గద్దె నెక్కలేదు.

– వెలుగుల అయ్యన్నదొర, వడ్డాది ఆటో యూనియన్ అధ్యక్షుడు, బుచ్చెయ్యపేట మండలం, అనకాపల్లి జిల్లా

# రోడ్డు ప్రమాదంలో నవ వధువు దుర్మరణం





బైక్‌ను ఢీకొట్టిన లారీ, భర్త పైడిరాజు

**తగరపువలస:** జాతీయ రహదారిపై వలందపేట వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మద్దిలపాలెంలో నివాసం ఉంటున్న నవ వధువు కోడూరు చంద్రతేజ దేవి(24) దుర్మరణం పాలయ్యారు. భీమిలి ఎస్‌ఐ జి.పైడిరాజు తెలిపిన వివరాలివీ.. భీమిలి మండలం శింగనబందకు చెందిన గంగడ పైడిరాజుకు అనకాపల్లిలోని గాంధీనగర్ ఆంజనేయ కాలనీకి చెందిన చంద్రతేజ దేవితో ఈ ఏడాది ఫిబ్రవరి 18న వివాహం జరిగింది. అనంతరం వీరు మద్దిలపాలెంలో స్థిరపడ్డారు. శింగనబందలో జరుగుతున్న పైడితల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాల్లో పాల్గొన్న వీరు.. అమ్మవారిని దర్శించుకుని తిరిగి బైక్‌పై మద్దిలపాలెం ప్రయాణమయ్యారు. వీరి వెనుకనే వస్తున్న లారీ.. బైక్ హ్యాండిల్‌కు ఢీ కొట్టడంతో రోడ్డుపై పడిపోయారు. ఈ ప్రమాదంలో చంద్రతేజదేవి చనిపోగా ఆమె భర్త పైడిరాజుకు తీవ్రగాయాలయ్యాయి. అతన్ని చికిత్స కోసం సంగివలస అనిల్ నీరుకొండ జనరల్ ఆస్పత్రికి తరలించారు. భీమిలి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# 80 లీటర్ల నాటు సారా స్వాధీనం



దేవరాపల్లిలో నాటు సారాతో పట్టుబడిన వ్యక్తులతో దేవరాపల్లి ఎస్‌ఐ నాగేంద్ర

**దేవరాపల్లి:** గుట్టుచప్పుడు కాకుండా ఇద్దరు వ్యక్తులు తరలిస్తున్న 80 లీటర్ల నాటు సారాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక ఎస్‌ఐ డి.నాగేంద్ర తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నాటు సారు తరలిస్తున్నట్టు ముందస్తు సమాచారం మేరకు ఎస్‌ఐ తన సిబ్బందితో శారదా నది పరివాహక ప్రాంతంలో దేవరాపల్లికి సమీపంలో దాడి చేశారు. జీనబాడుకు చెందిన జి.శ్రీనివాసులు, జి.రాంబాబు నుంచి 80 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి, కోర్టుకు తరలించారు.

**3400 లీటర్ల బెల్లం పులుపు ధ్వంసం**

రైవాడ జలాశయం సమీపంలో నాటు సారా తయారీ స్థావరంపై దాడి చేసి 3400 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసినట్లు ఎస్‌ఐ నాగేంద్ర తెలిపారు. నాటు సారా తయారీకి వినియోగించిన 17 డ్రమ్ములతో పాటు ఇతర సామగ్రిని సీజ్ చేశామన్నారు.

# వాల్తేర్ డివిజన్‌కు రికార్డు ఆదాయం



**తాటిచెట్లపాలెం:** ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేర్ డివిజన్ నూతన రికార్డులను సృష్టిస్తోంది. ఇంతవరకు నెలకొల్పిన వాటిని అధిగమిస్తూ నూతన చరిత్రను లిఖించింది. ఇటీవలే వాల్తేర్ డివిజన్ ఆదాయార్జనలో, సరకు రవాణాలో సృష్టించిన రికార్డు మరువక ముందే మరో నూతన రికార్డు నెలకొల్పినట్లు సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి తెలిపారు. వివరాలిలా.. వాల్తేర్ డివిజన్ స్క్రాప్ అమ్మకాల్లో రికార్డు ఆదాయాన్ని సంపాదించింది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో డివిజన్ పరిధిలోని స్క్రాప్‌ను విక్రయించడం ద్వారా రూ.161.53 కోట్లు ఆదాయం సమకూర్చుకుంది. గతేడాది కంటే ఇది 71.5 శాతం అధికంగా ఎగబాకింది. గతేడాది ఆదాయం కేవలం రూ.94.42 కోట్లు మాత్రమే. ఈ ఏడాది 2817.4 మెట్రిక్ టన్నుల స్క్రాప్(ఐరన్, స్లీపర్స్, పనికిరాని వస్తువులు, నాన్ ఫెర్రస్ వంటి) అమ్మకాల ద్వారా రూ.161.53 కోట్లు ఆదాయం సాధించింది. ఈ సందర్భంగా వాల్తేర్ డివిజన్, మెటీరియల్స్ మేనేజ్‌మెంట్, సివిల్ ఇంజినీరింగ్, మెకానికల్, క్యారేజ్ అండ్ వేగన్, లోకోషెడ్స్, ఫైనాన్స్ ఇతర విభాగాల అధికారులు, సిబ్బందిని డీఆర్‌ఎం సౌరభ్ ప్రసాద్ అభినందించారు.

# టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



ఎమ్మెల్యే కన్నబాబు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు



వైఎస్సార్‌సీపీలో చేరిన అడ్డూరుకు చెందిన టీడీపీ, జనసేన కార్యకర్తలకు కండువాలు కప్పి ఆహ్వానిస్తున్నఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

**యలమంచిలి రూరల్:** అచ్యుతాపురం మండలం చోడపల్లిలో టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన 50 కుటుంబాలు ఎమ్మెల్యే కన్నబాబురాజు సమక్షంలో శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. యలమంచిలిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చోడపల్లి వైఎస్సార్‌సీపీ నేతలు గండిబోయిన వెంకట్, కర్రి అప్పారావు ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. 50 కుటుంబాలకు చెందిన సుమారు 150 మందికి పైగా వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో టీడీపీకి చెందిన పంచాయతీ 4, 10 వార్డు సభ్యులు కాకి లక్ష్మి, పట్నాల రాజు, కల్లు గీత కార్మికుల సంఘం మండల కార్యదర్శి కాకి రమణ, పితాని లక్ష్మీకాంతం, పోలవరపు గోవిందు, దమ్ము శివ, కాకి దుర్గాప్రసాద్, ఎంగ్ర అప్పారావు, తదితరులు ఉన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు, ఎమ్మెల్యే కన్నబాబు విధానాలు నచ్చి పార్టీలో చేరినట్టు వారంతా తెలిపారు. చోడపల్లి ఉప సర్పంచ్ చొప్ప గురునాథ్, చోడమాంబిక అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ పితాని చిరంజీవి, యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొద్దపు ఎర్రయ్యదొర, మున్సిపల్ వైస్ చైర్మన్ అర్రెపు గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

**రాంబిల్లి:** మామిడివాడ శివారు చినకలవలపల్లి గ్రామంలో టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన 45 మంది శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే యువీ రమణమూర్తిరాజు(కన్నబాబు) కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ నాయకులు నెట్టెం సత్యనారాయణ, సేనాపతి సన్యాసిరావు, కలవలపల్లి సత్యనారాయణ సమక్షంలో కలవలపల్లి రమణ, కాశీ, గణేష్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ధూళి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే ధర్మశ్రీ సమక్షంలో..**

**చోడవరం:** చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ సమక్షంలో అడ్డూరు గ్రామానికి చెందిన టీడీపీ, జనసేనకు చెందిన 40 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వైఎస్సార్‌సీపీ నాయకులు శరగడం చిమ్మినాయుడు, బోరా రమేష్, యలమంచిలి శ్రీను ఆధ్వర్యంలో చేరిన ఆయా కుటుంబ సభ్యులకు కండువాలు వేసి ధర్మశ్రీ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అడ్డూరు గ్రామాన్ని ఎవరూ పట్టించుకోలేదని, ధర్మశ్రీ ఎమ్మెల్యే అయ్యాక వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు వచ్చి ఎంతో మేలు జరిగిందని పార్టీలో చేరిన వారు చెప్పారు. ధర్మశ్రీ గెలుపునకు కృషి చేస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో యలమంచిలి పెద్దరమణ, చిన రమణ, సన్నిబాబు, బొడ్డేటి హరీష్, జోగా వెంకటరమణ, సానబోయిన మహాలక్ష్మినాయుడు, నమ్మి రమణ, పోలా అప్పలనాయుడు, శరగడం కాశి, సానబోయిన నాయుడు, మామిడి చిన దాలినాయుడు, శ్రీను, నాయుడు, తదితరులు ఉన్నారు.



చినకలవలపల్లిలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబు

# హెచ్‌పీసీఎల్‌తో ఎల్‌అండ్‌టీ ఎంవోయూ



ఎల్‌అండ్‌టీ జియోస్ట్రక్చర్‌తో ఒప్పంద కాగితాలపై సంతకాలు చేస్తున్న షిప్‌యార్డ్ అధికారులు

**సింధియా :** హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ సంస్థ ఫ్లీట్ సపోర్ట్ షిప్‌ల లాండింగ్ ప్లాట్‌ఫారం, డాక్ వంటి భవిష్యత్తు ప్రాజెక్ట్‌ల కోసం సంస్థ సామర్థ్యాన్ని పెంచే దిశగా ఎల్‌అండ్‌టీ జియోస్ట్రక్చర్‌తో ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు శనివారం మౌలిక సదుపాయాల అప్‌గ్రేడేషన్‌పై రెండు సంస్థల ప్రతినిధులు సంతకాలు చేశారు. 20 నెలల ప్రాజెక్ట్ కాలానికి గానూ దేశీయంగా అత్యాధునికమైన 300 టీ గోలియత్ క్రేన్‌ను ఇన్‌స్టాల్ చేయడంతో పాటు అనుబంధిత మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, స్లిప్‌వేని అప్‌గ్రేడ్ చేయనున్నట్లు షిప్‌యార్డ్ అధికారులు తెలిపారు.

# ములకలాపల్లిలో పెళ్లింట భారీ చోరీ



ములకలాపల్లిలో చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న ఎస్‌ఐ నాగేంద్ర

**దేవరాపల్లి:** మండలంలోని ములకలాపల్లిలో ఓ పెళ్లింటిలో శనివారం తెల్లవారజామున భారీ దొంగతనం జరిగింది. సుమారు ఏడున్నర తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. ఎస్‌ఐ నాగేంద్ర తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ములకలాపల్లికి చెందిన మజ్జి సతీష్‌కు ఎం.కోడూరుకు చెందిన యువతితో ఈ నెల 27న వివాహమైంది. శనివారం వేకువజామున సతీష్ ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించారు. ఇంటి వరండాలో నిద్రిస్తున్న పెళ్లి కుమారుడి బంధువైన ఎం.కోడూరుకు చెందిన పిల్లా లక్ష్మి మెడలోని రెండున్నర తులాల పుస్తెలతాడు, ఐదు తులాల బంగారు గొలుసును అపహరించుకుపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఘటనా స్థలాన్ని ఎస్‌ఐ నాగేంద్ర శనివారం పరిశీలించారు. దొంగతనం ఏ సమయంలో జరిగింది.. ఇంట్లోకి ఎలా ప్రవేశించారు.. తదితర వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. క్లూస్ టీమ్‌తో ఆధారాలు సేకరించామని ఎస్‌ఐ తెలిపారు.

# లారీ ఢీకొని ద్విచక్ర వాహనదారుడి మృతి

**అనకాపల్లి:** మండలంలో జాతీయ రహదారి సిరసపల్లి గ్రామంలో లారీని ఢీకొని ద్విచక్ర వాహనచోదకుడు మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. రూరల్ ఎస్‌ఐ తేజేశ్వరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలో చవితిని వీధికి చెందిన తంతడి శివకుమార్(33) విశాఖ డాక్‌యార్డులో ప్రైవేట్ కాంట్రాక్టర్‌గా పని చేస్తున్నాడు. శనివారం విధులు ముగించుకుని విశాఖ నుంచి అనకాపల్లికి బైక్‌పై వెళ్తుండగా.. సిరసపల్లి గ్రామం వద్ద వెనక నుంచి లారీ ఆయన్ను బలంగా ఢీకొంది. ఈ ఘటనలో శివకుమార్‌కు తీవ్ర గాయాలు కావడంతో స్థానిక ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

# సండే క్లాసిఫైడ్స్ — సాక్షి

## Education

■ SINGLE SITTING : 10th, 12th, B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., M.B.A, BBA, BCA, B.Tech., D.Ed., B.Ed.,Agriculture, Pharmacy, Nursing, (For Drop outs / Back Logs) from recognised Universities. Exams in April/May. Cont ✆ : 73383 76874 [R-418]

### ONE SITTING

■ 10th, 12th, Degree (all), PG (all), BBA, BCA, MBA, MCA, B.Sc (Agr), B.Sc (Nursing), Para Medical, Diploma, B.Tech, M.Tech, B.Ed., LLB from Recg. Univ. Exams April / May. Ph : 83417 74299 [V- 796973]

## Real Estate

### COMMERCIAL FOR RENT

■ Commercial Officer Space for Rent, 2nd Floor, 1650 Sft., Semi Furnished, Vinaygar Heights, Sampath Vinayaka Temple Road, Assilmetta. Ph : 76809 69623, 91823 33031 [V- 2440]

### FOR SALE

■ అమ్మకానికి 2BHK ఫ్లాట్, మొత్తం విస్తీర్ణం 1200 sqft, 1St ఫ్లోర్, D Mart నుండి 0.4 km నడిచే దూరం, GKR టవర్స్-1, శ్రీనగర్ గాజువాక, భానుప్రసాద్. Ph: 9059078009 సంప్రదించండి. [WB-56668]

### FLAT FOR SALE

■ MVP Colony, Vizag 1800 Sft. 3 Bed Room Flat East Facing Yendada 950 Sft. 2 Bed Room Flat East Facing For sale. Cont : 99082 32343, 80087 21195 [V-2455]

■ 2 B/R 825 Sft. N/F, Satya Sai Residency, Nr. Virat Nagar, Laxminarasimha Nagar, Nr. Simhachalam Dept., Flat for Sale. Cont : 89786 23126 [V- 3118]

■ 2000 Sft. 3 BHK New Flat for sale at Beach Road, Near VUDA Park, Visakhapatnam. Contact : 80080 14447 [V- 2453]

■ 1580 Sft. 3 BHK New Deluxe Flat for sale. Near Akkayyapalem, Visakhapatnam. Cont : 80080 14447 [V- 2452]

### BUILDING FOR SALE / LEASE

7000 Sft. Building each floor 1680 Sft. is for Sale or Long lease for Corporate Offices, Hostel or Guest House in APHB Colony, Near Gangavaram Port Road, Pedagantyada. 98493 13116

■ 2200 Sft. 3 BHK New Flat for sale at Seethammadhara, Visakhapatnam. Cont : 80080 14447 [V- 2451]

■ Sattivanipalem, Vizag New Gated Community Flats 2BHK Flat 32 Lacs and 3BHK Flat 50 Lacs 865/970/ 1040 /1375 Sft. Club House, Swimming Pool, Car Parking, Ready to occupy from may 2024 onwards for 3700/- Sft. (Rates may hike after Elections) Phone/WhatsApp : 90300 84099 [V- 2448]

■ పెందుర్తి 36L, 31L (Cash) అఖిలేశ్వరి హాస్పిటల్, పోలీస్‌స్టేషన్ డౌన్ 2 BHK, 990, 935 Sft., వాస్తు, కార్ పార్కింగ్, లిఫ్ట్, N/E కార్నర్, ఈస్ట్ ఫేస్. ఫోన్ : 93965 58800, 92466 28802 [V- 6445]

■ Flat for Sale at Ushodaya Jn., Beside Spencers Main Road facing 1250 Sft, E/F, 2 Bed with Cupboards old Flat. Rs. 7300/- per Sft. Ph: 82476 12838 [V- 11881]

■ 2 BHK Flats for Sale. Yendada 2BHK, 1200 Sft. North & South Facing, Lift and Car Parking Available. Ph : 70323 64567, 94930 75319 [V- 11882]

■ Booking Open 2 B/R Flat 1000sft 27 Lakhs, Loan can be arranged at Vasavi Layout, near Ayyannapeta, Vizianagaram. Cell: 92466 24248. [V- 823761]

■ 3 BHK 2750 Sft Total Cupboard Works & Fully Furnished. Sea view Each Floor one Flat, Two car Parking, Near by Taj Hotel, R.K.Beach, Vizag. Ph: 98491 88559. [V-11874]

■ 1650 Sft. E/F, 74 Sq.yds UDS, Lift, Car parking & Generator, 3 Yrs Old, 3rd Floor, Group House, N.G.G.O's Colony, Akkayyapalem. Sft. Cost : 7500/-. Ph : 76589 48288 [V- 3091]

■ Vizag, Lawson's Colony, Near KKR Gowtham School, S/F, 2 BHK (1095 S.ft., UDS 40.26 Sq.Yards) Flat For Sale ✆ 99496 59959 [B-3238]

### HOUSE FOR SALE

■ Independent House Sale G+2 115 Sq.yds, North Facing, Bike Parking Getting 40K Rent at Maddilapalem. Ph : 94931 94994 [V- 3094]

■ New Fully Furnished 3 BHK Duplex House for sale @ 89 L. W/F 120 Sqyds. Near Koneru at Simhachalam. Ph : 95502 34666, 80191 41014 [V- 11879]

■ చంద్రయపేటకు 3 కి॥మీ॥ దూరంలో మర్రివలస గ్రామాన్ని అనుకుని మహాగని మొక్కలతో గ: రూ. 4499/-, ఇన్‌స్టాల్‌మెంట్ సౌకర్యం కలదు & 20 లక్షలకే సబ్బవరంలో ఇల్లు. సంప్ర॥ 70934 10171 [V-1521]

■ చినముషిడివాడ – జోగులాంబ బస్టాప్ దరి 289 చ॥గ॥ల్లో సెల్లార్ + 2 ఫ్లోర్ కమర్షియల్ + 3 BHK ఫ్లోర్ ఫుల్ ఫర్నిచర్, లిఫ్ట్ సౌకర్యంతో అమ్మకం. ఫోన్ : 93987 12347, 98495 54873 [V- 3109]

### LAND FOR SALE

■ 82 సెంట్లు అగ్రికల్చరల్ ల్యాండ్ ఫర్ సేల్, పీలా జగ్గారావు లిక్కర్ గోడౌన్ దగ్గర, అనకాపల్లి. Contact : 88002 34608 [V-2441]

■ అనకాపల్లి కొత్త హైవేని అనుకొని కోడూరు జంక్షన్‌లో 12 ఎకరములు భూమి అమ్మకమునకు కలదు. సంప్రదించండి : 91333 33331 [V- 3096]

■ విశాఖలో పరవాడ దీపాంజలినగర్ ఎదురుగా VUDA వెంచర్స్ ఆనుకొని 6 ఎకరాల భూమి అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 63094 13937 [V-1936]

■ విజయనగరం జిల్లా జమ్మి మండలం జి.సింగవరం గ్రామంలో 1.35 ఎకరాలు సపోటా తోట అమ్మకానికి కలదు. సంప్ర : 90638 90162, 94406 60987, 81062 34196 [V- 36460]

### PLOT FOR SALE

■ పరవాడ మండలం, నునపర్తి రోడ్, రావాడ గ్రామంలో 200 గజాలు ఈస్ట్ ఫేసింగ్ వుడా అప్రూవ్డ్ స్థలం అర్జెంటుగా అమ్మకానికి కలదు. ఫోన్ : 99896 01514 [V- 2432]

■ వేపగుంటకి 5 కి.మీ. దూరంలో ఎక్స్‌ప్రెస్ హైవేకి దగ్గర పెదగాడి విలేజ్లో 240 చ॥గ॥ కార్నర్ ఉడా బిట్ అమ్మకమునకు కలదు. ఫోన్ : 98856 41069 [V- 11880]

■ భోగాపురంలో పంచాయితీ స్థలాలు గజం: 2 వేలకే వేపాడ దగ్గర పంచాయితీ స్థలాలు గజం: 2 వేలకే దేవరాపల్లి, వేపాడల్లో "శ్రీగంధం ఫాంలాండ్" గజం: 4 వేలకే విశాఖ ఏరియాల్లో వుడా ప్లాట్లు/ఫ్లాట్స్ కలవు. 63001 72408 [V- 2460]

■ NH-16 ఆనందపురం నుండి పెందుర్తి హైవే రోడ్‌లో శొంఠ్యాం దగ్గరలో VUDA అప్రూవ్డ్ 6 లైన్స్ హైవేకి 2వ బిట్‌లో 250 చ॥గ॥ & 150 చ॥గ॥ అమ్మకం. ఫోన్ : 99895 91877, 94934 31577 [V- 823763]

■ 6లక్షలకే 111 గజాలు జీవీఎంసీ 77వ వార్డు పరిధిలో మొత్తం 130 బిట్లు ఇల్లులు, బస్సులు, రైతు బజార్, షాప్‌లు, వాటర్, ఎలక్ట్రికల్ అన్ని కలవు. సంప్ర॥ 70936 32399. [V- 796995]

■ 6 లక్షలకే 200 గ॥ ఫార్మ్‌ల్యాండ్ సైట్. 6 రకముల పండ్ల మొక్కలతో. 33 Ft. రోడ్లు, ల్యాండ్ కన్వర్షన్, కాంపౌండ్ వాలుతో. 3 సం॥ ఫ్రీ మెయింటెనెన్స్. కొత్తవలసకు 17 KM. అరుకు రోడ్డుకు 8 KM. ఫోన్ : 96523 30845 [V- 3044]

■ 200 Sq.yds E/F Plot No. 2 of Subhagruha Sukruthi Lohitha 3 at Sontyam / Mamidilova village Near to Pendurthi - Anadapuram high way. Ph : 97013 48433 [V- 796991]

■ ఆనందపురం దగ్గరలో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు 200 చదరపు గజాలు వెస్ట్ ఫేసింగ్‌తో చ॥గ॥ 9,500/- మాత్రమే, నో మీడియేటర్స్. ఫోన్ : 78937 91597, 95422 17999 [V- 6677]

■ భోగాపురం టోల్‌గేట్ దగ్గర నేషనల్ హైవేకి 4 కి॥మీ॥ లో మామిడి సాగుతో 100 గజాల నుండి ఇండ్ల స్థలాలు కలవు. గజం కేవలం 3999/-, చుట్టూ కాంపౌండ్ వాల్, ల్యాండ్ కన్వర్షన్ స్పాట్ రిజి॥తో 76720 16183. [V- 1818]

■ శుభగృహ VMRDA అప్రూవ్డ్ ప్లాట్స్ వైజాగ్‌లో శొంఠ్యాం, తగరపువలస, భోగాపురం, కొత్తవలస నందు కలవు. గజం 5000/- నుండి 18000/- వరకు కలవు. 80% బ్యాంక్‌లోన్ సదుపాయం కలదు. Job Opportunity కలదు. సంప్ర॥ 95534 27982. [V- 11915]

■ సబ్బవరం జంక్షన్‌కి సమీపంలో రిజిస్ట్రార్ ఆఫీస్ వెనుక గల లే అవుట్ నందు 100 చ॥గ॥ ఇండ్ల స్థలం రూ.14లక్షలు మాత్రమే. వివరాలకై సంప్ర॥ భాను @ 83099 48334 [V- 3694]

■ విశాఖలో పరవాడ దగ్గర ఉడా అప్రూవ్డ్ లేఅవుట్‌లో 40 ft BT రోడ్లు, డ్రైనేజ్, పార్క్ & విద్యుత్ సౌకర్యాలతో 287, 200, 167 చ॥గ॥ ప్లాట్లు రిజిస్ట్రేషన్‌తో చ॥గ॥ రూ.6500/-లకే అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96383, 99498 60840 [V-1937]

■ ఆనందపురం-పెందుర్తి హైవే మధ్య శొంఠ్యాం దగ్గరలో VMRDA అప్రూవ్డ్ 521, 533, 1054 గజాలు 40' రోడ్ గవర్నమెంట్ రేట్ కన్న తక్కువ ధరకే కలదు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ఫోన్ : 98851 66445 [V- 823765]

■ విశాఖ సిటీ లిమిట్స్‌లో తక్షణమే ఇల్లు కట్టుకునే వీలుగా అన్ని సదుపాయాలతో చ॥గ॥ 6500/– లకే & సబ్బవరం హైవేపైన ఇంటి స్థలాలు కలవు. ఫోన్ : 89777 57823 [V- 2657]

■ North Face Plot 300 Sq.yds 40x70 at Chandipuri Colony, Prahaladapuram, Gopalapatnam For Sale 2 Cr, Brokers Excuse. Call Ph: 9959100999 [HA-1400]

■ Sheelanagar : 200 Sq. yards VUDA Approved, West facing Plot Sale. 33 Feet Road, 30 x 60 size, 55,000/- per yard ✆ 81810 03366 [B-3239]

### TO-LET

■ 4 BHK Independent Villa. Facing : North and East (2 Side Facing) Gated Community. Sivajinagar, Kurmannapalem, Beside : Aganampudi Toll Gate. Ph : 93378 22250 [V- 6444]




## Services

### BUSINESS OFFER

■ 10 Beded Hospital for Lease / Rent. Visakhapatnam. Contact : 94402 39894 [V- 11878]

■ నెలకు మంచి ఆదాయం వచ్చు మాన్యుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీ(న్యూ మిషనరీ) & ప్రొడక్ట్ ఫార్ములాతో సప్లై & ఇనిస్టాల్ చేసి ఇవ్వబడును ✆ 73967 98623 [B-3182]

■ స్మాల్ ఇన్వెస్ట్‌మెంట్‌తో మీ ఇంటివద్దే ఫిక్స్/డబుల్ ప్రాఫిట్ సంపాదించండి. నిరుద్యోగులకు, మార్కెటింగ్ లీడర్స్, మహిళలకు చక్కటి ఉపాధి అవకాశం. ఫోన్ 7013544075, 7416087357 [H-801500]

### GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :– బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :– 98484 88068/ 77992 23300 [V- 11800]

### CHANGE OF NAME

■ నేను, సూరిశెట్టి విజయ(పాత పేరు) S/o. సూరిశెట్టి రాము, D.No. 22-112-33, పెదగంట్యాడ, విశాఖపట్నం, 530044. నేను నా పేరును సూరిశెట్టి విజయ్ కుమార్ (కొత్తపేరు)గా మార్చుకున్నాను. ఇక నుండి నా పేరు సూరిశెట్టి విజయ్ కుమార్ (Surisetti Vijay Kumar) (కొత్త పేరు) అని పిలుస్తారు. [HA-56496]

### GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న వస్తువులను విడిపించి మార్కెట్ ధర ప్రకారం కొని స్పాట్‌క్యాష్ ఇవ్వబడును. ఆఫీసులో పనిచేయుటకు లేడీరిసెప్షనిస్ట్‌లు & రికవరీ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత : ఇంటర్, ఆపైన. జీతం : 14,500 - 22,000 వజ్ర గోల్డ్ కంపెనీ. ✆ 90300 86615 [B-1264567]

### OLD AGE HOME

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90108 92178 [V- 797147]

## Wanted

■ వైజాగ్, SKLM, VZM జిల్లాలలో రైల్వేలో అవుట్‌సోర్సింగ్ ద్వారా పనిచేయుటకు బుకింగ్ క్లర్క్స్, సూపర్‌వైజర్స్, ఎంక్వైరీ అనౌన్సర్స్, జూని॥ ఇంజనీర్స్, గ్యాంగ్ మేన్, ట్రాక్ మేన్, సిగ్నల్ ఆపరేటర్స్, షిఫ్ట్ ఆపరేటర్స్, అటెండర్స్, నర్సుగా చేయుటకు 10th, ఇంటర్, ఏనీ (డిగ్రీ, P.G) MBA, MCA, బిటెక్ (ఆల్ బ్రాంచెస్) చేసిన వారు M/F అర్జంటుగా కావలెను. జీతం : 25 K - 35 K. సంప్రదించండి : 89770 11865, 89770 11864 [V- 11883]

■ వైజాగ్‌సిటీ, గాజువాకలోని మా ఎలక్ట్రానిక్స్ షోరూం నందు సేల్స్, కంప్యూటర్ ఆపరేటర్ కొరకు లేడీస్, మార్కెటింగ్‌కు 2 వీలర్ ఉన్న జెంట్స్ కావలెను. శ్రీ పద్మజ డిజిటల్స్. ✆ 98497 93469, 81796 65659 [B-1239030]

■ ప్రముఖ కార్పొరేట్ సంస్థ యందు పనిచేయుటకు మేనేజర్లు కావలెను. Housewifes, Rtd., VRS, Teachers కావలెను. M/F, F/P (Salary and Incentive). ఫోన్ : 83097 38489, 90326 00553 [V- 3129]

■ డ్రాయింగ్ టీచర్ (Female) కావలెను. పార్ట్‌టైమ్ (4-8 PM), రవివర్మ (డ్రాయింగ్ ఇన్‌స్టిట్యూట్, చినముషిడివాడ. సంప్రదించండి : 99667 45266, 97035 37605 [V- 823768]

■ భీమిలిలో గెస్ట్‌హౌస్‌లో పనిచేయుటకు 10th/ ఇంటర్ చదివిన నైట్ సూపర్‌వైజర్ కావలెను. భీమిలి, తగరపువలస పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ఫోన్ : 94903 63850 [V- 823769]

■ సెక్యూరిటిగార్డులు కావలెను. వైజాగ్ సిటీ జగదాంబ/గాజువాక/దాబాగార్డెన్స్ & అనకాపల్లి ఏరియాలకు. జీతం: 12,000 - 14,000/- ఇతర సదుపాయాలు కలవు. సెల్: 93815 33726/ 81795 52684. [V-3040]

■ BHARTI Airtel Ltd నందు పనిచేయుటకు Team Leaders, Sales Promoters మరియు Sales Executives (స్త్రీ/పురుషులు) కావలెను. 91210 01188, 99490 11565. [V-6441]

■ దాబాగార్డెన్ దగ్గర మొబైల్ షాపులో వర్క్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ (Male) కావలెను. సంప్ర : 93810 97971, 98664 19653 [V- 823772]

■ Urgent Requirement wanted Staff Male / Female part time / Full Time No. of Jobs-10. Summer Jobs Available. Contact : 76739 05876, 78976 97989 [V-11911]

■ Wanted Technicians & Telecallers Salary: 8000/- + Incentives. System Operator with CRM Exp. Salary: 11000/- for IFB Franchise at MVP. Cont 97019 98628, 80081 19307 [V-823760]

■ Required Electrical Contractors - IRP Infra Tech Pvt Ltd, a Leading Telecom Infrastructure Company is looking for ELECTRICAL CONTRACTORS to Execute Earthing & Electrical Works in Ground Based Telecom Towers in Various Locations of Andhra Pradesh. Interested Contractors Apply by E-mail to electirp24@gmail.com or Contact ✆ 91604 42234, 83098 81908 [OA-468]

■ సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్, డెలివరీ బాయ్స్, సూపర్‌వైజర్లు, కేరళ టీచర్లు కావలెను. బయోడేటా, ఫోటో వాట్సాప్ చేయండి. RSR వైజాగ్. ఫోన్ 77029 59468. [V-1509]

■ విశాఖపట్నం నందు లాడ్జి & రెస్టారెంట్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, క్యాషియర్, బెల్‌బాయ్స్, వెయిటర్స్ కావలెను. సంప్రదించండి. ఫోన్ : 92462 34599 [V- 3117]

■ క్యాంపస్ ఇన్‌ఛార్జీలు, క్లాసు ఇన్‌ఛార్జీలు, హాస్టల్ ఇన్‌ఛార్జీలు, వార్డెన్స్‌గా పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. జీతము: 10000/- నుండి 20000/-వరకు ఇవ్వబడును.(ఉచిత భోజనం, వసతి కల్పించబడును) విద్యార్హతలు:Inter Above,వయస్సు: 21+, పనిచేయు స్థలం: మాస్టర్‌మైండ్స్, గుంటూరు. 92487 33372 [G-5214]

■ Wanted Lady Teachers for VI to X Std. All Subject Teachers. Ayyappanagar, Muralinagar, VSP-07. Ph: 70935 13411. [V-2457]

■ సత్యం హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు /నర్సులు కావలెను. జీతం: 18000/- నుండి 30000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ఫోన్ 8019117633 / 6302532832. [HA-1401]

■ ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగావకాశాలు చూపించబడును. Ph: 9063782378/ 7997997365 [HA-1046]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను పేషెంట్స్‌ను చూసుకొనుటకువర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9160900024/ 9640400073 [HA-1420]

**గమనిక**

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## క్లుప్తంగా

### ఆశ కార్యకర్తలను ఆదుకోవాలి



వెంకటలక్ష్మి కుమారుడు శరత్‌చందుకు రూ. 92 వేల చెక్కు అందజేస్తున్న సత్యవతి

అనకాపల్లి : మెదడు సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతున్న మార్టూరు గ్రామానికి చెందిన ఆశ కార్యకర్త డి.వెంకటలక్ష్మికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో వైద్యం అందించి, ఆర్థికంగా ఆదుకోవాలని ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి వి.సత్యవతి కోరారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆశ వర్కర్స్ అందించిన రూ.92 వేల నగదును వెంకటలక్ష్మి కుమారుడు శరత్‌చందుకు శనివారం చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా సత్యవతి మాట్లాడుతూ గ్రామాల్లో వైద్య సేవలందిస్తున్న ఆశ కార్యకర్తలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.పార్వతి, కోశాధికారి సూర్యకళ, జిల్లా అధ్యక్షుడు ఆర్.శంకరరావు, కార్యవర్గ సభ్యులు బి. రామలక్ష్మి, కె.వరలక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

### రెవెన్యూ సిబ్బందిని అడ్డుకున్న ముగ్గురిపై ఫిర్యాదు

అనకాపల్లి : విధి నిర్వహణలో ఉన్న రెవెన్యూ సిబ్బందిపై ముగ్గురు దాడి చేసినట్టు పోలీసులకు ఫిర్యాదు అందింది. అక్కిరెడ్డిపాలెం పంచాయతీ పరిధి సర్వే నంబర్-111లో వెంకటరమణపేట కొండ వద్ద నిర్మించిన నాలుగు దుకాణాలను అనకాపల్లి తహసీల్దార్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు అక్కిరెడ్డిపాలెం సచివాలయ వీఆర్వో వినోద్ ఆధ్వర్యంలో సిబ్బంది శనివారం సాయంత్రం తొలగిస్తుండగా ఘర్షణ చోటు చేసుకుంది. దుకాణాలు తొలగిస్తున్న ముగ్గురు వ్యక్తులు వినోద్ తదితరులపై దాడి చేసినట్లు రూరల్ పోలీసులకు రాత్రి ఫిర్యాదు అందింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు చెప్పారు. స్థానిక దుకాణ యజమాని అప్పారావు మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు, సచివాలయ ఉద్యోగులు తమకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా దుకాణాలు పడగొట్టారని, దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

### మద్యం తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు

అనకాపల్లి: మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై పట్టణ సీఐ శంకరరావు శనివారం కేసు నమోదు చేశారు. సీఐ తెలిపిన వివరాలివి.. ఒడిశాకు చెందిన బంగా హర్ష, కశింకోట మండలం కొత్తపల్లి బుచ్చియ్యపేట గ్రామానికి చెందిన కె.ప్రసాద్ బైక్‌పై మూడు ఫుల్ బాటిల్స్, రెండు బ్రీజర్స్ ద్విచక్రవాహనంపై తరలిస్తుండగా స్థానిక మెయిన్ రోడ్డులో వాహనాల తనిఖీలో పట్టుబడ్డారని తెలిపారు. ఈ మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తునట్లు చెప్పారు.

### అనకాపల్లి సినిమాలు

| | |
|---|---|
| గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ (తెలుగు 3డి) | సత్యనారాయణస్క్రీన్-1 |
| టిల్లు స్క్వేర్ | సత్యనారాయణస్క్రీన్-2 |
| ఓం భీం బుష్ | షిర్డిసాయి |
| గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ (తెలుగు 3డి) | పర్తిసాయి |
| ది గోట్ లైఫ్ | వెంకటేశ్వర |
| కలియుగ పట్టణంలో | శ్రీసత్య |
| టిల్లు స్క్వేర్ | రామచంద్ర |

### రక్త నిల్వలు

అనకాపల్లి: జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 33 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఏ పాజిటివ్-7 యూనిట్లు, బీ పాజిటివ్-16 యూనిట్లు, ఓ పాజిటివ్-8 యూనిట్లు, ఏబీ పాజిటివ్-2 యూనిట్లు శుద్ధి చేసిన రక్తం నిల్వ ఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్ బ్యాంకు టెక్నీషియన్ యు.లోకేష్ (9703619706) నంబరులో సంప్రదించవచ్చు.

### గ్యాస్ సమాచారం

అనకాపల్లి: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా శనివారం 329 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 305 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ (08924223595)ని సంప్రదించవచ్చు.



## ఊరు మారింది

# రేబాక.. అభివృద్ధిలో కేక

పల్లెలు పట్టణాలను తలపిస్తున్నాయి. ఐదేళ్ల క్రితం వరకు శిథిలావస్థలో ఉండే పంచాయతీ కార్యాలయం, పెచ్చులూడుతున్న తరగతి గదులు, తాటాకుల ఇళ్లతో దర్శనమిచ్చే గ్రామాలు ఇప్పుడు మచ్చుకు కూడా కనిపించడంలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పల్లెలకు కొత్త కళ వచ్చింది. ప్రతి చిన్న అవసరానికి పట్నాలకు పోవాల్సిన బాధ పల్లెవాసులకు తప్పింది. ఇప్పుడు పల్లెలు పట్నాలకు దీటుగా అభివృద్ధి చెందుతున్నాయి.



రైతు భరోసా కేంద్రం

- రూ.1 కోటితో సచివాలయ భవన నిర్మాణం
- రూ.40 లక్షలతో సీసీరోడ్డు, డ్రైనేజీల ఏర్పాటు
- ఐదేళ్లలో రూ.19,51,74,689 కోట్లతో గ్రామానికి కొత్త రూపురేఖలు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



నాడు-నేడులో అభివృద్ధి చేసిన ప్రాథమిక పాఠశాల

తుమ్మపాల : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేబాక గ్రామం అభివృద్ధి బాటన సాగిపోతోంది. ఇక్కడ పాఠశాలలు అద్భుతంగా తీర్చిదిద్దబడ్డాయి. డిజిటల్ తరగతులు, ట్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ వంటి ఆధునిక సౌకర్యాలు విద్యార్థులకు కొత్త ఒరవడి నేర్పుతున్నాయి. రహదారులు మెరుగుపడ్డాయి. తాగునీటి సౌకర్యం ఏర్పడింది. ప్రజల అవసరాలు తీర్చే సచివాలయాలు ఆవిర్భవించాయి. వలంటీర్ వ్యవస్థ నిరంతరం పని చేస్తోంది. వ్యవసాయాన్ని మరింత పరుగులు పెట్టించే విధంగా రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య సమస్యల తక్షణ పరిష్కారానికి వెల్‌నెస్ కేంద్రాలు, చెత్తసేకరణ కేంద్రాలు, సీసీరోడ్లు, సీసీ డ్రైనేజీల నిర్మాణాలతో రేబాక అద్భుతంగా అభివృద్ధి చెందింది. రూ. 19 కోట్ల పైచిలుకు నిధులతో రేబాక గ్రామాన్ని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తీర్చిదిద్దింది. జాతీయ రహదారికి ఆనుకుని ఉండటంతో ఈ గ్రామం శరవేగంగా అభివృద్ధిపథాన సాగిపోతోంది.

#### గ్రామ సమీపానే ప్రభుత్వ కార్యాలయాలు..

ఇక్కడికి సమీపంలోనే జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయం, జిల్లా పంచాయతీ కార్యాలయం, జిల్లా వనరుల కేంద్రం, జిల్లాస్థాయి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఉండడంతో గ్రామం నిత్యం సందడిగా ఉంటుంది. రెండు చోట్ల జగనన్న లేఅవుట్లు వేసి దాదాపు 100 మందికి ఇంటి పట్టాలు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గడచిన ఐదేళ్లలో గ్రామం రూపురేఖలు మారి ప్రజల జీవన ప్రమాణం కూడా పెరిగింది.

#### పంచాయతీ, మండల పరిషత్ నిధులతో చేపట్టిన పనులు

- రేబాక బీసీ కాలనీలో సుమారు 1 కిలోమీటరు సీసీ డ్రైనేజీ నిర్మాణం
- బీసీ కాలువ నుంచి పాల కేంద్రం వరకు సీసీ డ్రైనేజీ నిర్మాణంతో మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం
- రామాలయం వీధిలో 300 మీటర్ల మేర సీసీ డ్రైనేజీ
- గురజాడనగర్‌లో శ్రీకృష్ణ మందిరం నుంచి జిమ్ వరకు సీసీ డ్రైనేజీ నిర్మాణం
- గురజాడనగర్ శివారున సీసీ రోడ్డు నిర్మాణం
- కాపుశెట్టివానిపాలెంలో జాతీయ రహదారికి అనుసంధానంగా రోడ్డు అభివృద్ధి
- ప్రధాన రహదారి గుండా సీసీ డ్రైనేజీ నిర్మాణం
- కాపుశెట్టివానిపాలెం గ్రామంలో 500 మీటర్ల సీసీ డ్రైనేజీ నిర్మాణం
- 100కు పైగా మంచినీటి కుళాయిల ఏర్పాటు
- జగనన్న లేఅవుట్ల వద్ద రెండు మంచినీటి బోర్ల ఏర్పాటు

#### పరోక్ష నగదు బదిలీ జాబితా (నాన్ డీబీటీ)

| | |
|---|---|
| ఇంటి స్థలాలు | 85 2,09,10,000 |
| జగనన్న విద్యా కానుక | 178 12,64,156 |
| జగనన్న తోడు (రుణాలు) | 111 20,66,709 |
| జగనన్న గోరు ముద్ద | 181 17,93,167 |
| వైఎస్సార్ సంపూర్ణ పోషణ | 228 42,70,440 |
| ఇంటింటికీ రేషన్ | 982 2,14,15,808 |
| 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లు | 30 3,96,660 |
| నాన్ డీబీటీ మొత్తం (కోట్లలో)రూ. | 5,21,51,940 |



సీసీ రోడ్డు



సీసీ డ్రైనేజీ కాలువ



నిర్మాణంలో ఉన్న సచివాలయ భవనం

#### ప్రత్యక్ష నగదు బదిలీ జాబితా (డీబీటీ)

| | |
|---|---|
| జగన్నన అమ్మఒడి | 340 1,61,27,634 |
| జగనన్న విద్యాదీవెన | 219 57,16,507 |
| జగనన్న వసతి దీవెన | 174 25,89,437 |
| వైఎస్సార్ రైతు భరోసా | 325 1,55,92,650 |
| వైఎస్సార్ ఉచిత పంటల బీమా | 72 22,477 |
| వైఎస్సార్ సున్నా వడ్డీ, పంట రుణాలు | 30 47,975 |
| రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ | 106 4,11,681 |
| వైఎస్సార్ పెంఛన్ కానుక | 524 5,25,22,750 |
| వైఎస్సార్ చేయూత | 274 1,27,68,750 |
| వైఎస్సార్ ఆసరా | 517 2,10,09,189 |
| వైఎస్సార్ సున్నా వడ్డీ (ఎస్‌హెచ్‌జీ) | 638 12,02,310 |
| వైఎస్సార్ కాపు నేస్తం | 48 24,15,000 |
| వైఎస్సార్ ఈబీసీ నేస్తం | 01 30,000 |
| వైఎస్సార్ కల్యాణమస్తు | 03 1,50,000 |
| వైఎస్సార్ ఆరోగ్యశ్రీ | 102 28,23,560 |
| వైఎస్సార్ ఆరోగ్య ఆసరా | 63 3,63,100 |
| హౌసింగ్ (లబ్ధిదారులకు చెల్లింపులు) | 58 49,75,241 |
| వైఎస్సార్ బీమా | 07 8,90,000 |
| వైఎస్సార్ వాహన మిత్ర | 66 19,00,000 |
| జగనన్న చేదోడు | 20 5,00,000 |
| జగనన్న తోడు (వడ్డీ) | 62 42,488 |
| తెల్లరేషన్ కార్డుదారులకు కోవిడ్ సహాయం | 922 9,22,000 |
| ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) మొత్తం (కోట్లలో) | రూ. 14,30,22,749 |

# వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు

కశింకోట: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా శ్రేణులు కష్టపడి పని చేయాలని పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు కోరారు. మండలంలోని పేరంటాలపాలెం, తేగాడ గ్రామాల్లో శనివారం రాత్రి నిర్వహించిన పార్టీ శ్రేణుల సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి గ్రామాల్లో ప్రజలకు పార్టీ శ్రేణులు వివరించి పార్టీకి విజయం చేకూర్చాలన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు మలసాల కిశోర్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్‌కుమార్, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడును అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కొత్తపల్లి, జోగారావుపేట గ్రామాల్లోనూ శుక్రవారం రాత్రి పార్టీ శ్రేణులతో సమావేశాలు నిర్వహించి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం గురించి దిశానిర్దేశం చేశారు. సమావేశాల్లో జెడ్పీటీసీ సభ్యుడు దంతులూరి శ్రీధర్‌రాజు, పార్టీ మండల సచివాలయ కన్వీనర్ కలగా గున్నయ్యనాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీటిపల్లి లక్ష్మి, తేగాడ ఎంపీటీసీ సభ్యురాలు మంగతాయారు, కొత్తపల్లి సర్పంచ్ కోన నాయుడు, పేరంటాలపాలెం ఉప సర్పంచ్ వజ్రం శ్రీను, పార్టీ నాయకుడు నీటిపల్లి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ చిన్నారుల అభ్యున్నతికి చేయూతనివ్వాలి

- డీఈవో వెంకటలక్ష్మమ్మ



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఈవో వెంకటలక్ష్మమ్మ

తుమ్మపాల: ప్రత్యేక అవసరాలు గల పిల్లలు కూడా సమాజంలో భాగమని, వారి అభ్యున్నతితోనే ఏ సమాజమైనా పురోగమిస్తుందని జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటలక్ష్మమ్మ అన్నారు. ఇందుకు క్షేత్రస్థాయిలో విద్యాశాఖ పరిపాలనాధికారులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, వైద్యశాఖ, జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ సమష్టిగా కృషి చేయాలని కోరారు. పాఠశాల స్థాయిలో సహిత విద్య కార్యకలాపాలపై జీవీఎంసీ టౌన్ గర్ల్స్ హైస్కూల్లో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి ఓరియెంటేషన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. దివ్యాంగ చిన్నారుల కోసం ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష అభియాన్ అనేక కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ వారికి చేయూతనిస్తోందన్నారు. ఇందులో భాగంగానే దివ్యాంగులు కూడా ఇతర చిన్నారులతో సమానంగా చదువుకునేలా పాఠశాల స్థాయిలో సహిత విద్యను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి చైల్డ్ ఇన్ఫో, యూ డైస్ ప్లస్‌లో నమోదు చేయడం ద్వారా వారికి అన్ని సేవలు అందించగలమన్నారు. విద్యాశాఖ, జిల్లా సహిత విద్య సమన్వయ అధికారి బి.శకుంతల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ఏపీవో వెంకటేశ్వరరావు, జిల్లా రిసోర్స్ పర్సన్‌లు బొడ్డు మహాలక్ష్మి నాయుడు, దేముడు బాబు, బి.వి.వరప్రసాద్, ప్రత్యేక ఉపాధ్యాయులు జగన్నాథనాయుడు, దేవుడునాయుడు, జిల్లాలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## మహిళలకు ముగిసిన కుట్టు శిక్షణ




కార్యక్రమంలో మాట్లాడుతున్న దిశ ఎస్‌ఐ రాములమ్మ

తుమ్మపాల: మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని దిశ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ రాములమ్మ ఆకాంక్షించారు. బవులువాడ పంచాయతీ దర్జీ కాలనీలో శారదా వ్యాలీ డెవలప్‌మెంట్ సమితి, లుపిన్ ఫార్మా కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. లుపిన్ ఫార్మా కంపెనీ ప్రతినిధి రాజేష్ కేటీ, హెచ్‌ఆర్ మేనేజర్ ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలకు అన్ని రంగాల్లో ప్రోత్సాహం అందిస్తామన్నారు. రానున్న రోజుల్లో డ్రైవింగ్‌లోనూ శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఎస్వీడీఎస్ కార్యదర్శి జోగినాయుడు మాట్లాడుతూ మహిళలు తమ కాళ్లపై తాము నిలబడటానికి ఇలాంటి శిక్షణలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసిన 60 మంది మహిళలకు సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆటో-కారు ఢీ.. 11 మందికి గాయాలు

అనకాపల్లి : ఆటోను కారు ఢీకొనడంతో 11 మందికి స్వల్పగాయాలు తగిలినట్లు ట్రాఫిక్ పోలీసులకు శనివారం ఫిర్యాదు అందింది. ట్రాఫిక్ ఎస్‌ఐ నర్సింగరావు కథనం మేరకు.. అనకాపల్లి నుంచి బుచ్చియ్యపేట మండలం దిమిలి గ్రామానికి వెళ్తున్న ఆటోలో ఎం.దుర్గాదేవి, వినయ్‌కుమార్, ఉమ, చంద్రతో పాటు మరో ఏడుగురు ప్రయాణిస్తున్నారు. వీరి ఆటో స్థానిక నర్సింగరావుపేట జీవీ కోటేశ్వరరావు వీధిలోకి రాగానే ఆటోను కారు ఢీకొంది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. ఆటో డ్రైవర్ సత్తిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ చెప్పారు.

# ఆరోగ్య సురక్షలో 351 మందికి సేవలు



సురక్ష శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న పీహెచ్‌సీ వైద్యాధికారి రమేష్



రోగులను పరీక్షిస్తున్న వైద్య నిపుణురాలు సాయికుందన



కంటి రోగులను పరీక్షిస్తున్న నేత్ర వైద్య నిపుణులు సంధ్య

కశింకోట: మండలంలోని చింతలపాలెంలో ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరాన్ని తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. శిబిరంలో 351 మందికి వైద్యులు సేవలందించారు. ప్రత్యేక వైద్య నిపుణులు సమత, సాయి కుందన, పీహెచ్‌సీ వైద్యాధికారి యు.రమేష్ శిబిరంలో రోగులను పరీక్షించి, మందులు పంపిణీ చేశారు. నేత్ర వైద్య నిపుణురాలు జి.సంధ్య సుమారు 25 మంది రోగులను పరీక్షించారు. వారిలో ఇద్దరికి ఆపరేషన్లు అవసరమని గుర్తించి సిఫార్సు చేశారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఎం.ఎస్.వి. ప్రసాద్, సీహెచ్‌వో కల్యాణి, ఏఎన్ఎం డి.భవాని, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా నూకాంబిక ఆలయ ముఖద్వార స్థాపన



ముఖద్వార స్థాపనలో పాల్గొన్న ఈవో, సిబ్బంది

అనకాపల్లి: గవరపాలెం నూకాంబిక అమ్మవారి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా శనివారం ముఖద్వార స్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో బండారు ప్రసాద్ మాట్లాడుతూ అమ్మవారి ముఖద్వార దర్శనాన్ని ఏప్రిల్ 22 నుంచి ప్రారంభిస్తామన్నారు. ఏప్రిల్ 7న కొత్త అమావాస్య సందర్భంగా జాతర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

### 1 నుంచి ఉచిత పాలిసెట్ కోచింగ్

అనకాపల్లి : స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ రహదారి కల్యాణి నర్సింగ్‌హోమ్ మేడపైన ఏప్రిల్ 1 నుంచి పౌర్ణమి సేవాసంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ నిర్వహిస్తున్నట్లు సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ నారాయణరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సుమారు 16 సంవత్సరాలుగా 12 మంది ఉపాధ్యాయులచే శిక్షణ ఇస్తున్నామన్నారు. ఉదయం 8 నుంచి 12, సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు కోచింగ్ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పోలీసు శాఖలో 40 ఏళ్ల సేవలు అభినందనీయం



పదవీ విరమణ చేసిన పోలీస్ సిబ్బందిని సత్కరిస్తున్న ఎస్పీ మురళీకృష్ణ

తుమ్మపాల: పోలీసు శాఖలో ఉద్యోగంలో చేరడం అదృష్టంగా భావించాలని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ అన్నారు. పోలీసు ఉద్యోగం ఎంతో ఒత్తిడితో కూడుకున్నదే అయినా ప్రజలకు నేరుగా సేవలు అందించే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా పోలీసు విభాగంలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీసు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఎస్పీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పదవీ విరమణ పొందిన ఏఆర్ ఎస్‌ఐ టి.అప్పారావు, చీడికాడ పీఎస్ హెడ్ కానిస్టేబుల్ జి.ధనరాజులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కానిస్టేబుల్‌గా పోలీస్‌శాఖలో ప్రవేశించి సుమారు 40 సంవత్సరాల పాటు విశేష సేవలు అందించి ఏఆర్ ఎస్సైగా, హెచ్‌సీగా పదవీవిరమణ పొందడం అభినందనీయమన్నారు. అదనపు ఎస్పీలు బి.విజయభాస్కర్, పి.సత్యనారాయణరావు, ఎస్‌బీ డీఎస్పీ బి.అప్పారావు, ఏఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఏవో బి.శారద, ఇన్‌స్పెక్టర్లు చంద్రశేఖర్, అప్పలనాయుడు, సతీష్ పాల్గొన్నారు.

## నూకాంబిక సన్నిధిలో బూడి ముత్యాలనాయుడు



వైఎస్సార్‌సీపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు శనివారం అనకాపల్లిలో ప్రచారం ప్రారంభించారు. ఎంపీ బి.వి.సత్యవతి, అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్‌లతో కలిసి ఆయన నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. -అనకాపల్లి

### ఉత్తరాంధ్రకు అన్యాయం చేసిన బీజేపీని ఓడించాలి




సమావేశంలో మాట్లాడుతున్న గంటా శ్రీరామ్

అనకాపల్లి : ఉత్తరాంధ్ర జిల్లాలకు తీవ్ర అన్యాయం చేసిన బీజేపీని ఓడించాలని సీపీఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 32 మంది ప్రాణత్యాగాలతో నిర్మించిన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అక్రమంగా అమ్మాలని ప్రయత్నిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలు ఓటుహక్కుతో బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రాజ్యసభ సభ్యుడిగా ఉన్న సీఎం రమేష్ ఏ రోజు ఏపీ గురించి మాట్లాడలేదన్నారు. పైగా ఫోర్జరీ సంతకాలతో బ్యాంకుల నుండి రూ.450 కోట్లు లూటీ చేసిన వ్యక్తికి అనకాపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీచేసే అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తేలయ్యబాబు, బి.ఉమామహేశ్వరరావు, బుగిడి నూకఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.